క్లుప్తంగా

బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా సతీష్



సతీష్‌కు ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే

వైరా: బీఆర్‌ఎస్ యువజన విభాగం వైరా నియోజకవర్గ అధ్యక్షుడిగా చల్లా సతీష్ నియమితులయ్యారు. మండలంలోని రెబ్బవరం గ్రామానికి చెందిన ఆయనకు గురువారం ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ముదిగొండ: యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిణి మందుల రాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువుల దుకాణాదారులు గ్రామాల్లో అధిక ధరలకు విక్రయించినట్లయితే వారి లైసెన్స్ రద్దు చేసి, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. యూరియా అవసరమై రైతులు సొసైటీల ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. ప్రతీ నెల గ్రామాల్లోని దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తామని, ప్రతీ షాపులో రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని సూచించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సౌభాగ్యం

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలోని ఎస్టీ కాలనీలో మండల పరిషత్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపీపీ కంకణాల సౌభాగ్యం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కందిమళ్ల రాధ, తాళ్లూరి బాబు, గండు సైదులు, గుగులోతు పంతులు, లావూరి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కొంగర గోపి, జోయన బోయిన గురవయ్య, పఠాన్ అఫ్జల్, గుగులోతు శారద, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, నరేష్, సాదు, బానోతు రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన



పూజల్లో పాల్గొన్న స్థానికులు, నాయకులు

వేంసూరు: మండలంలోని గూడూరు ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహాన్ని గురువారం ప్రతిష్ఠించారు. అయ్యదేవర హరిప్రసాద్ – బాపమ్మ దంపతులు విగ్రహాన్ని ప్రతిష్ఠించగా, పూజలకు కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి హాజరయ్యారు. పుల్లారావు, నాయుడు, ధనలక్ష్మి, దిలీప్, చెన్నారావు, దొడ్డా రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీఓ 142ను రద్దుచేయాలి

వైరా: ఆరోగ్య శాఖలో ఉద్యోగుల హేతుబద్ధీకరణకు ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 142ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గురువారం శాఖ ఉద్యోగులు వైరాలో వైరా ఎమ్మెల్యే రాములునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ... హేతుబద్ధీకరణతో పోస్టులు తగ్గిపోయి ప్రజలకు సరైన వైద్య సేవలు అందకపోయే ప్రమాదం ఉందన్నారు. ధనలక్ష్మి, భాస్కర్, శివరాజ్, అనంతరాములు, పెద్దపుల్లయ్య, కొమరమ్మ, జ్యోతిరత్నం తదితరులు పాల్గొన్నారు.

'రేబిస్'పై అవగాహన

మధిరరూరల్: కృష్ణాపురం మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ లో గురువారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ భాస్కరరావు మాట్లాడుతూ... రేబిస్ బారిన పడిన కుక్క, పిల్లి, కోతి, నక్క వంటి జంతువుల ద్వారా వైరస్ వ్యాపిస్తుందని, కరిచినప్పుడు వెంటనే ఆ గాయాన్ని ఎక్కువ నీటితో శుభ్రంగా సబ్బుతో కడిగి తుడిచి సమీపంలోని ప్రభుత్వాస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అనిత, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి నిమజ్జనం

నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ చెంతకు చేరాడు. గురువారం గణేష్ నిమజ్జన సంబురాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రలను ప్రారంభించారు. విచిత్ర వేషధారణలు, డప్పు చప్పుళ్లు, యువత నృత్యాలతో ఊరేగింపు శోభాయమానంగా నిర్వహించారు. లడ్డూవేలం నిర్వహించగా లడ్డూను కైవసం చేసుకునేందుకు పోటీ పడ్డారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: గణనాథుల శోభాయాత్ర..



కొణిజర్లలో..



పత్తుపల్లిటౌన్: వాసవీ గణపతి ఊరేగింపు..



ముదిగొండలో..



మధిరరూరల్: అన్నదానం చేస్తున్న మల్లు నందిని, డాక్టర్ రాంబాబు



పెనుబల్లిలో..



కొణిజర్లలో రూ.51 వేలకు లడ్డూను దక్కించుకున్న భక్తుడు మునెయ్య

గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: హైదరాబాద్ తుక్కుగూడ సభలో కాంగ్రెస్ ఆధ్వర్యాన ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పార్లమెంటరీ మహిళా ఇన్‌చార్జ్ షేక్ అమర్జహా బేగ్ సూచించారు. మండలంలోని మీనవోలులో గురువారం మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు హామీలతో రూపొందిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు వేమిరెడ్డి అనురాధ, సగ్గుర్తి రాజేశ్వరి, కోట వజ్రమ్మ, నాయకులు శీలం ప్రతాప్‌రెడ్డి, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కడియం శ్రీనివాసరావు, అనుమోలు శ్రీదేవి, జంగా ఉమామహేశ్వరి, షేక్ రజియా తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

పెనుబల్లి: మండలంలోని వీఎం బంజర సెంటర్‌లో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా గురువారం సీఐటీయూ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ చిన్న వయస్సులో దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడన్నారు. నాయకులు తాండ్ర రాజేశ్వరరావు, గాయం తిరుపతిరావు, నాగమణి, ధనలక్ష్మి, నీలమ్మ, లక్ష్మి, ఉమాకుమారి, కృష్ణవేణి, బెజవాడ సాయిశేషు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల జీవితాలతో చెలగాటం

వైరా: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పించకుండా బాలికల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయాబాయి విమర్శించారు. వైరాలోని గురుకుల విద్యాలయంలో బాలికలపై ఎలుకలు దాడి చేయగా, గురువారం ఆమె వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాలు ప్రారంభించడం తప్పా సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



బాలికలను పరామర్శిస్తున్న విజయాబాయి, జైపాల్

ధ్వజస్తంభం ఏర్పాటుకు ఎంపీ హామీ



ఎంపీ రవిచంద్రతో చైర్మన్

కారేపల్లి: కారేపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం(సంతగుడి)లో ధ్వజస్తంభం ఏర్పాటు కోసం రూ.2లక్షలు కేటాయిస్తానని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హామీ ఇచ్చారని గుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీని గురువారం ఖమ్మంలో కలిసిన ఆయన ఆలయంలో ధ్వజస్తంభం శిథిలావస్థకు చేరిన విషయాన్ని వివరించారు. దీంతో నూతన ధ్వజస్తంభం ఏర్పాటుకు రూ.2 లక్షలు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ ఉద్యోగి గణితి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ముదిగొండ: యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారిణి మందుల రాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువుల దుకాణాదారులు గ్రామాల్లో అధిక ధరలకు విక్రయించినట్లయితే వారి లైసెన్స్ రద్దు పరిచి, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. యూరియాను సొసైటీల ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. ప్రతీ నెల గ్రామాల్లోని దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తామని, షాపులో రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని సూచించారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం



చెక్కు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

చింతకాని: పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కమల్‌రాజ్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో కల్యాణలక్ష్మి పథకం పేరుతో ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందజేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతూ సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వినియోగించుకుంటూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు, ఏఎంసీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మంకెన రమేష్, మండల కన్వీనర్ పాను గోటి రత్నాకర్, నాగులవంచ సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు, తహసీల్దార్ రమేష్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విస్తృత పర్యటన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాములునాయక్

వైరారూరల్: మండలంలోని నారపునేనిపల్లి, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, దాచాపురం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీకి చెందిన రూ. 60 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల సందర్భంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు. విప్పలమడకలో అర్‌అండ్‌బీ రోడ్డు నుంచి శివాలయానికి వెళ్లేందుకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, ఎంపీటీసీ బూర్గు సంజీవరావు, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావులు ఎమ్మెల్యే రాములు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ లాల్ మహ్మద్, సర్పంచులు శీలం సుజాత, తుమ్మల జాన్‌పాపయ్య, కొరకొప్పుల అనిత, కోటా ఏలీషా, వేల్పుల జయరాజు, ఎంపీటీసీలు బూర్గు సంజీవరావు, శీలం వెంకటరామిరెడ్డి, మాగంటి సుందరమ్మ, గరికపాడు, పూసలపాడు సొసైటీ చైర్మన్లు అయిలూరి కృష్ణారెడ్డి, గాలి శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వైరా : వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ చైర్మన్ ఉండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం వైరా మండలం అష్టగుర్తికి చెందిన బీటెక్ విద్యార్థిని యాదాల రాణికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, కోడె సతీష్, ఎల్ ప్రభాకర్‌రావు, కేవీ ప్రసాద్, రామకృష్ణ, మహాలక్ష్మి, గోపీ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు శాంతినగర్‌కు చెందిన నిరుపేద విద్యార్థిని అమూల్యకు గురువారం ఆర్డీఓ అశోక చక్రవర్తి రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన అమూల్య నిరుపేద కుటుంబం కావడంతో వారు మాస్ స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించగా స్పందించిన మాస్ స్వచ్ఛంద సేవా సంస్థ రూ. 15 వేలు వితరణ చేశారు. ఆ నగదును ఆర్డీఓ చేతుల మీదగా అమూల్యకు అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండూరు కిరణ్‌కుమార్, గుర్రాల సుధీర్‌కుమార్, నల్లగట్ల మధు, తడికమళ్ళ వందనం, ఖమ్మంపాటి అప్పారావు, మల్లేశ్వరరావు, దాసరి సాల్మాన్‌రాజు, జానపాటి రోజ్‌వేణు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చలువాది నగేష్ ఆధ్వర్యంలో కల్లూరు ఉపాధ్యక్షుడు రాయల మురళి, అనితల మనువడు నాళ్ల బృహత్ జన్మదినం సందర్భంగా మిట్టపల్లికి చెందిన తుమ్మలపల్లి కృష్ణ కుమార్తె శ్రీమల్లిక కాలెయ వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 4 వేలు ఆర్థిక సాయం అందజేశారు. క్లబ్ అధ్యక్షులు దారా సురేష్, కోశాధికారి రాయల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, నాళ్ళ బాలాజి, నవ్య, ఇందోజు రమేష్, నాగుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్' ప్రారంభం



మాట్లాడుతున్న సప్తగిరి

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, డిప్లొమా, ఎంబీఏ ఫ్యాకల్టీ మెంబర్స్‌కు మూడురోజుల పాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగాం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హైద్రాబాద్‌కు చెందిన బోధనా శాస్త్రం శిక్షణ సలహాదారు ఎం.సప్తగిరి మాట్లాడుతూ... అధ్యాపకులకు సంబంధించిన వృత్తిపరమైన అభివృద్ధికి శిక్షణ ఉండాలని, స్వీయ నిర్దేశిత అభ్యాస వృత్తిపరమైన అభివృద్ధిని కొనసాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, చీఫ్ కౌన్సిలర్ కె.వి.జవహర్, అన్ని బ్రాంచీల విభాగాధిపతులు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ డిఎస్‌వి కృష్ణారెడ్డి, ఫ్యాకల్టీ మెంబర్స్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వంటావార్పు

వేంసూరు: సమస్యల పరిష్కారం అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా వేంసూరులో గురువారం సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం అంగన్‌వాడీలు తహసీల్ నుంచి మర్లపాడు రింగ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి వంటావార్పు నిర్వహించారు.

ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మధిర: చెవిలో పూలతో నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు



వైరా: సంఘీభావం తెలుపుతున్న నాయకులు

మధిర: రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల విష్ణువర్ధన్, కళ్యాణపు వెంకటేశ్వరరావు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు మధిర ప్రభుత్వాస్పత్రి వద్ద చెవిలో పువ్వుతో నిరసన తెలపగా ఐద్వా, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. నాయకులు పడకంటి మురళి, మధు, ఆశా కార్యకర్తలు సృజన, లక్ష్మి, అరుణ, సుజాత, భారతి, పద్మ పాల్గొన్నారు.

వైరా: సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు చెవిలో పూలు పెట్టుకుని నిరసనన తెలపగా ఐద్వా, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి అనుమోలు రామారావు, ఐద్వా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజితనాయకులు తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల మోహనరావు, బత్తుల ప్రమీల, శైలజ, రేణుక, దీప, కోటేశ్వరి, అమృత, నాగమణి, రజని, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలకేంద్రంలో ఆశా వర్కర్ల సమ్మె శిబిరాన్ని సీపీఎం మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వర్‌రావు సందర్శించి మద్దతు తెలిపి ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ మండలాధ్యక్షుడు షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వర్‌రావు, పులి వెంకటనరసయ్య, ఆశా వర్కర్లు రాణి, కన్నమ్మ, షేక్ పర్వీన్, తిరపతమ్మ, నీలిమ, శ్యామల, చైతన్య పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని తహసీల్ ఎదుట ఏర్పాటు చేసిన ఆశా కార్యకర్తల దీక్షా శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ అధ్యక్షుడు తుమ్మా విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శీలం నర్సింహారావు, మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు, జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంగ, రమణ, మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొండ్రు వెంకటరమణ, సండ్రు సుధారాణి, ఆశాలు గరికపాటి ఏసుమణి, విజయ, మరియమ్మ, వీరబాలమ్మ, వెంకట్రావమ్మ, భాయమ్మ, చైతన్య, రోజా, వెంకటనర్సమ్మ, తదితరులున్నారు.

చింతకాని: స్థానిక తహసీల్ ఎదుట ఆశా కార్యకర్తల సమ్మెకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణు, నాయకులు మడుపల్లి గోపాలరావు, మండల నాయకులు గడ్డం రమణ, దేశబోయిన ఉపేందర్, ఆశా కార్యకర్తలు కొప్పెర కమల, ఈశ్వరి, ఉమ పాల్గొన్నారు.



తల్లాడ: ర్యాలీ నిర్వహిస్తున్న ఆశాలు, నాయకులు



ఎర్రుపాలెంలో..



చింతకానిలో..